క్లుప్తంగా

పెయింటింగ్ కార్మికులను ఆదుకోవాలి



రామారెడ్డి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెయింటింగ్ పనులు చేస్తున్న కార్మికులను ఆదుకోవాలని బీఎస్‌ఆర్‌కేఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూసల శివ డిమాండ్ చేశారు. రామారెడ్డి గ్రామానికి చెందిన చింతకుంట రాజశేఖర్ లేబర్ పెయింటింగ్ పని చేస్తుండగా జారి కిందపడ్డాడు. ఘటనలో రాజశేఖర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బాధిత కార్మికుడి ఇంటికెళ్లి యూనియన్ సభ్యులు పరామర్శించారు. భరోసా కల్పించారు. పెయింటర్ యూనియన్ అధ్యక్షుడు ఏనుగుర్తి రాజనర్సు, శ్రీనివాస్, సురేష్, కిషన్, కల్యాణ్, లక్ష్మణ్, నరేష్, ఆర్యన్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్ సీఐగా రాజేష్



బాన్సువాడ: బాన్సువాడ రూరల్ పోలీస్‌స్టేషన్ సీఐగా రాజేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. బాన్సువాడలో రూరల్ సీఐగా పని చేసిన సత్యనారాయణగౌడ్‌ను హైదరాబాద్ కమిషనరేట్‌కు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో సీఐడీ విభాగంలో పని చేసిన రాజేష్‌ను బాన్సువాడకు బదిలీ చేశారు. బాన్సువాడ రూరల్ పోలీస్టేషన్ పరిధిలోకి బీర్కూర్, నస్రుల్లాబాద్, పిట్లం, నిజాంసాగర్ మండలాలు వస్తాయి.

ట్రాన్స్‌కో ఏఈ సత్యనారాయణగౌడ్ బదిలీ

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ట్రాన్స్‌కో ఏఈ సత్యనారాయణగౌడ్ బదిలీ అయినట్లు విద్యుత్ శాఖ సిబ్బంది ఆదివారం తెలిపారు. ఎల్లారెడ్డి ఏఈగా విధులు నిర్వర్తించిన సత్యనారాయణగౌడ్ కామారెడ్డికి బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. ఎల్లారెడ్డికి సర్వాపూర్ సబ్ ఇంజనీర్ వెంకటస్వామి బదిలీపై వచ్చినట్లు వారు తెలిపారు.

ఆర్థిక సాయం



భిక్కనూరు: కంచర్లలో ఇటీవల మృతి చెందిన మంగళి నారాయణ కుటుంబానికి రుద్రసేన ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. మంగళి నారాయణ అకస్మాత్తుగా మృతి చెందడంతో ఆయన కుటుంబం వీధిన పడింది. వారి ఆర్థిక పరిస్థితి అంత బాగా లేకపోవడం తెలిసి రుద్రసేన ఫ్రెండ్స్ సభ్యులు రూ.12 వేల నగదు అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం



పిట్లం(జుక్కల్): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో ఆదివారం ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 16 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించారు. షుగర్ నిర్ధారణ అయిన నలుగురికి డాక్టర్ రష్మిత కౌన్సిలింగ్ చేసి ఒక నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి వేణుగోపాల్, ఆస్పత్రి డైరెక్టర్లు సుభాకర్, దయానంద్ పాల్గొన్నారు.

మదర్సాలో కవి సమ్మేళనం



బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలోని దారుల్ ఉలూమ్ మదర్సాలో శనివారం రాత్రి నాతే ముషాహెరా(కవి సమ్మేళనం) కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యూపీ నుంచి మౌలానా తారిఖ్ జమీల్ హాజరయ్యారు. మహ్మద్ ప్రవక్త గొప్పతనాన్ని చాటుతూ కవులు నాతే ముషాహెరా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా రిజ్వాన్ ఖాస్మీ మాట్లాడుతూ.. మదర్సాలో చదువుకుంటున్న విద్యార్థులకు, ప్రజలకు ప్రవక్త గొప్పతనం తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాల కవులు పాల్గొన్నారు.

అయ్యప్పసేవా సమితి నూతన కమిటీ ఎన్నిక

దోమకొండ: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావులపల్లి నర్సారెడ్డి, ఉపాధ్యక్షుడిగా శెట్పల్లి శ్రీనివాస్ శర్మ, కోశాధికారిగా ఎర్ర నరేందర్, ప్రధాన కార్యదర్శిగా కంది వినోద్ కుమార్, సహాయ కార్యదర్శిగా పన్యాల బాపురెడ్డిలను ఎన్నుకున్నారు.



దావల్‌మల్కపల్లిలో జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న గ్రామస్తులు



తాడ్వాయి శివారులో..



అయిలాపూర్‌లో జంబికి వెళ్తున్న గ్రామస్తులు



ఎల్లారెడ్డిలో దీపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



సదాశివనగర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు..



దోమకొండలోని చాముండేశ్వరి ఆలయం వద్ద పూజలు



దోమకొండ పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ



ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ..



రాజంపేట గ్రామ చావడి వద్ద జెండా పూజ



రాజంపేట: సరస్వతి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

ఘనంగా దసరా ఉత్సవాలు

జిల్లాలో శనివారం దసరా పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి దేవాలయాలను దర్శించుకున్నారు. ఉదయం వాహన, ఆయుధ పూజలు చేపట్టారు. సాయంత్రం గ్రామ శివార్లలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో గడీలపై జెండాలు ఎగురవేశారు. కులమతాలకు అతీతంగా అలయ్-బలయ్ తీసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు గ్రామాల్లో రావణుడి బొమ్మను ఏర్పాటు చేసి దహనం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల్లో కొలువుదీరిన అమ్మవారిని ఆదివారం భాజాభజంత్రీల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. శని, ఆదివారాల్లో గ్రామాల్లో మటన్, చికెన్, మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి.

– సాక్షి నెట్‌వర్క్



గాంధారి మండలం గౌరారంలో..



బాన్సువాడలో అమ్మవారి శోభాయాత్రలో యువతుల కోలాహలం



దసరా పూజల్లో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



చుక్కాపూర్‌లో రథం ఊరేగింపు



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు దంపతులు



మాగిలో ర్యాలీగా వెళ్తున్న గ్రామ పెద్దలు



మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌సింధేకు శుభాకాంక్షలు



నాగిరెడ్డిపేట: దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్



ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజుకు..



ఆత్మకూర్‌లో జడకొప్పులాటాడుతున్న స్థానికులు



గోపాల్‌పేటలో జమ్మిచెట్టుకు పూజలు



రాజంపేట: హిందూ దళ్ ఆధ్వర్యంలో రావణ ప్రతిమను దహనం చేస్తున్న భక్తులు



భిక్కనూరు మండలం తిప్పాపూర్‌లో..



దేవునిపల్లిలో..



పోచారం గ్రామంలో అమ్మవారి శోభాయాత్ర



మద్నూర్‌లో జంబి చెట్టుకు పూజలు



బోర్లంలో అలయ్ బలయ్ తీసుకుంటున్న గ్రామస్తులు



కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ



మద్నూర్‌లో దుర్గామాత ఊరేగింపు



మహమ్మద్ నగర్‌లో..



గాంధారిలో..



లింగంపేటలో జెండా ఆవిష్కరిస్తున్న గ్రామ పెద్దలు



లింగారెడ్డిపేటలో ..

'అధర్మంపై ధర్మానిది ఎప్పుడూ విజయమే'



బాన్సువాడ: అధర్మంపై ఎప్పుడు ధర్మమే విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం విజయ దశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి పాత బాన్సువాడ చావిడి వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్య సమాజ్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ర్యాలీగా మినీ స్టేడియానికి చేరుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, తదితరులున్నారు.

దుర్గామాత లడ్డూ రూ.55 వేలు

భిక్కనూరు: జంగంపల్లి దుర్గామాత లడ్డూ రూ.55 వేలు పలికింది. నవరాత్రులు దుర్గాదేవి మండపంలో పూజలందుకున్న అమ్మవారి వద్ద ఉంచిన లడ్డూకు ఆదివారం వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన మాదుగుల అంజమ్మస్వామి యాదవ్ వేలం పాటలో లడ్డూను దక్కించుకున్నారు. దుర్గాదేవి సేవా సమితి ప్రతినిధులు లడ్డూను అంజమ్మస్వామి యాదవ్‌కు అందజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

దోమకొండ: లింగుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఐదు గుళ్ల నిర్మాణానికి ఆదివారం విరాళం అందజేసినట్లు ముత్యంపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ముత్తగారి శిరీష్‌గౌడ్ తెలిపారు. ఆలయ కమిటీ ప్రతినిధులకు రూ.20 వేలు అందించామన్నారు. కార్యక్రమంలో లింగుపల్లి గ్రామానికి చెందిన ఆలయ కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

విజయానికి ప్రతీక దసరా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

బిచ్కుంద(జుక్కల్): చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే పండుగ విజయ దశమి పండుగని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. దసరా సందర్భంగా శనివారం బిచ్కుందలో ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు జంబి చెట్టుకు పూజలు చేసి రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయ దశమి సందర్భంగా కొత్త ఉపాధ్యాయులకు నియామక పత్రాలు సీఎం అందించి వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. కార్యక్రమంలో బండాయప్ప మఠం పీఠాధిపతి శ్రీ సోమయప్ప స్వామిజీ, సీనియర్ నాయకులు మల్లికార్జునప్ప శెట్కార్, విఠల్‌రెడ్డి, గంగాధర్, సోపాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయుల నడుమ దసరా పండుగ

రామాలయంలో ఆశీర్వచనం తీసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

దర్గాలో పూజలు చేస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

- స్వగ్రామం పోచారంలో వేడుకలు
- దర్గాలో ప్రత్యేక ప్రార్థన, మైనార్టీలకు విందు

బాన్సువాడ రూరల్: సొంతూరులో ఆత్మీయుల నడుమ పండుగ జరుపుకోవడంలో ఉండే ఆనందమే వేరని రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన సొంతూరు పోచారం గ్రామంలో దసరా వేడుకలు జరుపుకుని మాట్లాడారు. తన తాత ముత్తాతల కాలం నుంచి ప్రతి ఏటా దసరా నాడు మా ఇంటి ఆవరణలో గడీపై వెలసిన దస్తగిరి దర్గాలో చాదర్, పూలు సమర్పించి ప్రార్థనల అనంతరం దసరా ఉత్సవాలు ప్రారంభిస్తామన్నారు. గ్రామంలో ప్రత్యేక పూజ అనంతరం విజయానికి చిహ్నంగా జెండా ఎగురవేసి పండుగ జరుపుకుంటామన్నారు. విందుకు హాజరైన ముస్లింలకు కృతజ్ఞతలు తెలిపారు.

మద్నూర్‌లో ప్రత్యేకం.. గుర్రంపై ఊరేగింపు

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలో దసరా పండగను ప్రత్యేకంగా నిర్వహిస్తారు. మండల కేంద్రంలోని ఆర్య సమాజ్‌లో శనివారం దసరా పండగ సందర్భంగా ఆర్య సమాజ్ సభ్యులు యజ్ఞం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో ఆనవాయితీగా వస్తున్న ఊరేగింపులో హైదరాబాద్ నుంచి వచ్చిన ఆర్య సమాజ్ రాష్ట్ర ప్రియదత్త శాస్త్రీజీని గుర్రంపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఆర్యసమాజ్ సభ్యులు పాల్గొన్నారు.